ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.11.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేపాల్ ప్రధానమంత్రి బలేంద్ర షాతో ఈరోజు న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

2. భారత్- నెదర్లాండ్స్ తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాయని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు.

3. 2030-31 నాటికి దేశ వస్త్ర మార్కెట్‌ను 350 బిలియన్ డాలర్ల స్థాయికి విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు.

4. తుర్కియేలో నిర్వహించిన ఐక్యరాజ్యసమితి 31వ వాతావరణ మార్పుల సదస్సు ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగిసింది.

PM - NEPAL BILATERAL

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేపాల్ ప్రధానమంత్రి బలేంద్ర షాతో ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-నేపాల్ సంబంధాల పూర్తి స్థాయిని సమీక్షించి, పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకుంటారు. అనంతరం కొన్ని నూతన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, వివిధ రంగాల్లో సహకారాన్ని మరింత విస్తృతం చేసేలా రూపొందించిన ద్వైపాక్షిక పత్రాలపై ఇరువురు నేతలు సంతకాలు చేస్తారు.అభివృద్ధి భాగస్వామ్యం, ఇంధనం, జలవిద్యుత్,

రైల్వేలు, అనుసంధానత, మౌలిక సదుపాయాలు, సాంకేతికత వంటి రంగాలలో పలు కొత్త ప్రాజెక్టులు, ఒప్పందాలకు ఈ సమావేశం వేదిక కానుంది.

NSD

NETHERLANDS FM VISIT

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో నెదర్లాండ్స్ విదేశాంగ మంత్రి టామ్ బెరెండ్సెన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ మాట్లాడుతూ... భారత్-నెదర్లాండ్స్ తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాయని, ఇరు దేశాలు రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ముందుకు సాగేందుకు మార్గాన్ని సుగమం చేస్తుందని అన్నారు. గత రెండేళ్లలో యూరోపియన్ యూనియన్‌తో అపారమైన పురోగతితో ఈ ద్వైపాక్షిక సంబంధానికి ఒక విస్తృత నేపథ్యం ఉందని మంత్రి అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో పాటు భద్రత, రక్షణ భాగస్వామ్యం కూడా దీనికి కేంద్రబిందువని తెలిపారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావాలని భారత్ ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. ఇరువురు మంత్రులు ఉక్రెయిన్ వివాదం, నల్ల సముద్రం పరిస్థితి, గల్ఫ్ వివాదం, దాని పర్యవసానాలపై చర్చించారు. ఉగ్రవాదం, వాతావరణ మార్పు వంటి రంగాలలో కలిసి పనిచేయడం ప్రాముఖ్యతను జయశంకర్ వివరించారు.

S/B – JAISHANKAR

NSD

INDIA NEPAL TRAIN SEEVICE

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య, నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్ మధ్య కొత్తగా ప్రవేశపెడుతున్న రైలు సర్వీసును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేపాల్ ప్రధానమంత్రి బలేంద్ర షా ఈరోజు సంయుక్తంగా ప్రారంభించనున్నారు. న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఇరువురు నేతలు ఈ రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తారు. భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన 'సరయూ-కమలా ఎక్స్‌ప్రెస్' అనే ఈ రైలు సర్వీసు, రామాయణ సంప్రదాయంతో ముడిపడి ఉన్న రెండు గమ్యస్థానాలైన - సీతామాత జన్మస్థలం జనక్‌పూర్ ధామ్, శ్రీరాముని జన్మస్థలమైన

అయోధ్యల మధ్య ఒక ముఖ్యమైన రైలు అనుసంధానాన్ని నెలకొల్పుతుంది. ఇది సరిహద్దు అనుసంధానాన్ని, మతపరమైన పర్యాటకాన్ని, భారత్-నేపాల్ స్నేహాన్ని బలోపేతం చేసే దిశగా భారతీయ రైల్వే తీసుకున్న ఒక ప్రధాన ముందడుగు అని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు.

NSD

JITENDRA SINGH-HEALTH SUMMIT

ఆరోగ్య సంరక్షణ సాంప్రదాయ చికిత్సా విధానాలకు అతీతంగా భారత్ అభివృద్ధి చెందుతోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ విధానం వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా ఉందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఆరోగ్య సదస్సులో మాట్లాడుతూ మంత్రి.... భవిష్యత్ వ్యూహాల ద్వారా వ్యాధుల నివారణపై పరిశోధనలు కేంద్రీకరించడంతో భారత్ భవిష్యత్ ఆరోగ్య సంరక్షణ విధానం వైపు అడుగులు వేస్తోందని తెలిపారు. మధుమేహం, ఊబకాయం, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు యువతను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయని, అందువల్ల నివారణ ఆరోగ్య సంరక్షణ, ముందస్తు గుర్తింపు అత్యవసరమని అన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, తగ్గుతున్న శారీరక శ్రమ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జీవనశైలి సంబంధిత ఆరోగ్య ప్రమాదాలు పెరగడం వల్ల ఈ సవాళ్లు మరింత అధికమయ్యాయని మంత్రి అన్నారు. ఆరోగ్య సంరక్షణ, శాస్త్రీయ సామర్థ్యాలలో భారతదేశంలో భారీ మార్పులు వచ్చాయని, నివారణ ఆరోగ్య సంరక్షణ, వ్యాక్సిన్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ప్రపంచ భాగస్వామిగా ఎదుగుతోందని మంత్రి పేర్కొన్నారు.

NSD

GIRIRAJ TEXTILE MARKET

2030-31 నాటికి దేశ వస్త్ర మార్కెట్‌ను 350 బిలియన్ డాలర్ల స్థాయికి విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చేనేత, హస్తకళలతో పాటు మొత్తం వస్త్ర పరిశ్రమ వృద్ధిని వేగవంతం

చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలోని పుణెలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో జౌళి రంగ పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత, చేతివృత్తుల రంగాలు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI), సెంట్రల్ సిల్క్ బోర్డ్ (CSB), జనపనార పరిశ్రమ, రాష్ట్ర, ప్రాంతీయ వస్త్ర పరిశ్రమల పనితీరును సమీక్షించారు.

NSD

FUR REV AMIT SHAH - ARUNACHAL

కేంద్ర హోం మంత్రి అమిత్ షా అరుణాచల్ ప్రదేశ్ ఇటానగర్ సమీపంలోని హోలోంగిలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం 12వ బెటాలియన్ క్యాంపస్ ను ప్రారంభించారు. అరుణాచల్ ప్రదేశ్ సహా ఇతర ఈశాన్య ప్రాంతాలలో విపత్తు నిర్వహణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, NDRF సంసిద్ధత, ప్రతిస్పందన సామర్థ్యాలను మెరుగుపరచడం ఈ కొత్త క్యాంపస్ లక్ష్యం. ఈ బెటాలియన్ అరుణాచల్ ప్రదేశ్‌కే కాకుండా మొత్తం ఈశాన్య ప్రాంతానికి, పొరుగు ప్రాంతాలకు కూడా సేవలు అందిస్తుందని అమిత్ షా అన్నారు. విపత్తు సంసిద్ధతను బలోపేతం చేయడం, ఆర్థిక స్వయం సమృద్ధి ని ప్రోత్సహించడం, మెరుగైన జీవనోపాధి అవకాశాలను కల్పించడం వల్ల అరుణాచల్ ప్రదేశ్, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధిలో ముఖ్యమైన ప్రాధాన్యతలుగా ఉంటాయని అమిత్ షా పేర్కొన్నారు.

S/B – AMIT SHAH

NSD

COP31

తుర్కియేలోని అంటాల్యా నగరంలో నిర్వహించిన ఐక్యరాజ్యసమితి 31వ వాతావరణ మార్పుల సదస్సు ఎలాంటి ఒప్పందం లేకుండానే నిన్న ముగిసింది. తుది పత్రంలో శిలాజ ఇంధనాలను స్పష్టంగా ప్రస్తావించాలా వద్దా అనే దానిపై విభేదాల కారణంగా, ఐక్యరాజ్యసమితి వాతావరణ చర్చలు ఒక సమగ్ర ఒప్పందం లేకుండానే ముగింపుకు వచ్చాయి. వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఈ ప్రతిపాదిత ఒప్పందం

చాలా బలహీనంగా ఉందని పేర్కొంటూ, యూరోపియన్ యూనియన్ సహా అనేక ఇతర దేశాలు దానిని తిరస్కరించాయి. శిలాజ ఇంధనాలు, వాతావరణ ఆర్థిక సహాయం, ఇతర వివాదాస్పద అంశాలపై దేశాలు ప్రధాన ఒప్పందంపై ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి.

NSD

KHURSEONG - GOYAL

పశ్చిమ బెంగాల్ కుర్సియోంగ్‌లోని మకైబారిలో తేయాకు పరిశ్రమ భాగస్వాములతో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ సమావేశం నిర్వహించారు. భారత తేయాకు బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో తేయాకు రంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లు, దాని భవిష్యత్ అవకాశాలపై దృష్టి సారించారు. డార్జిలింగ్ కొండలు, టెరాయ్, డూయార్స్ ప్రాంతాలలోని తేయాకు తోటలను ప్రభావితం చేసే కీలక సమస్యలపై చర్చలు జరిపారు. ఈ సమావేశానికి డార్జిలింగ్ MP రాజు బిస్తా, కుర్సియోంగ్ MLA సోనమ్ లామా, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, తేయాకు పరిశ్రమకు సంబంధించిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

NSD

PREZ VP PM TN- ACCIDENT

తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ప్రార్థించారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల చొప్పున ప్రధానమంత్రి ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

NSD

CRICKET-INDIA-NZ TEST

వెల్లింగ్టన్‌లో భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టు ఐదో రోజు కడపటి వార్తలు అందే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 184 పరుగులతో ఆడుతోంది.

అంతకుముందు, భారత్ తొలి ఇన్నింగ్స్ ను 9 వికెట్ల నష్టానికి 720 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది.

NSD

HOCKEY - IND VS THAI

హాకీ మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా నిన్న భోపాల్ లో జరిగిన లీగ్ మ్యాచ్ లో భారత్- థాయిలాండ్ పై 7-0 తేడాతో ఘన విజయం సాధించింది.

NSD

IMD-WEATHER

రాబోయే 4 రోజుల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్‌లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశాలో ఈరోజు దట్టమైన పొగమంచు అలుముకుంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

NSD

SHUKLA MP-I 23.11.2026

PM - NEPAL BILATERAL

Prime Minister Narendra Modi will hold bilateral talks with Nepal Prime Minister Balendra Shah at Hyderabad House in New Delhi today. Both leaders will review the full range of India-Nepal relations and exchange views on regional and international issues of mutual interest. The two Prime Ministers will virtually inaugurate several completed initiatives apart from carrying out foundation stone laying ceremonies for some new projects. A number of forward-looking bilateral documents in diverse areas are expected to be concluded and exchanged following the talks. The major outcomes are likely to be in the domains of development partnership, energy, hydropower, railways, connectivity, addressing climate

change and disaster resilience, infrastructure, and technology.

The visiting dignitary arrived in the natoional capital yesterday on a two day visit. He will be accorded a ceremonial welcome at Rashtrapati Bhavan this morning. The Nepal Prime Minister will pay his respects to Mahatma Gandhi by laying wreath at Rajghat. He will call on President Droupadi Murmu later this afternoon. Our correspondent reports that this is Prime Minister Balendra Shah's first bilateral visit.

CB/**Suparna/0352**

SHUKLA MP-I 23.11.2026

NETHERLANDS FM VISIT

External Affairs Minister Dr S Jaishankar held talks with Minister of Foreign Affairs of the Netherlands, Tom Berendsen in New Delhi yesterday. In his opening remarks, Dr Jaishankar said that India and Netherlands had elevated ties to a Strategic Partnership and the roadmap forged by both countries allows the pathway to proceed forward. He said there is the larger context of this bilateral relationship with enormous progress in the last two years with the European Union. He added that the centrepiece of that is the free trade agreement, but also the security and defence partnership. He said India looks forward to the operationalization of the FTA. Both Ministers discussed the Ukraine conflict and the Black Sea situation, and the Gulf conflict and its implications. He stressed the importance of working together in areas like terrorism and climate change.

(S/B JAISHANKAR)

Mr Berendsen arrived in New Delhi yesterday on a two day visit to India. The Netherlands Foreign Affair Minister will also meet Union Minister Ashwini Vaishnaw today.

CB/Suparna/0405

SHUKLA MP-II

23.11.2026

COP31

This year's United Nations Climate Change Conference, COP31, at Antalya in **Turkiye** ended yesterday with no agreement for the first time since 2009. The UN climate talks collapsed without an overarching

agreement after deep disagreements over whether to explicitly mention fossil fuels in the final text. European Union and several other countries rejected the proposed deal, saying it is too weak to advance the fight against climate change. The two-week negotiations, known as COP31, continued nearly 48 hours beyond their scheduled conclusion, making them the longest COP on record. However, countries failed to reach a consensus on a main agreement, known as a cover decision, amid irreconcilable differences over fossil fuels, climate finance and other contentious issues. Disagreements over explicitly mentioning fossil fuels and providing financial support to developing countries ultimately prevented governments from reaching an overarching agreement. European Union, along with several countries, refused to accept the final proposal put forward by the joint Turkish-Australian leadership because it did not explicitly mention fossil fuels. Fossil fuels remained one of the biggest sticking points throughout the negotiations, with Saudi Arabia and other major oil-producing countries lobbying against their inclusion in the final document.

NET/0600

TRIPTI EP-I

22.11.2026

JITENDRA SINGH-HEALTH SUMMIT

Science and Technology Minister Dr Jitendra Singh has said that healthcare in India is evolving beyond conventional treatment approaches with focus on scientific innovations, disease prevention and more accurate treatment. He said this approach is in line with the vision of Viksit Bharat 2047. The Minister said this at a Health Summit organized by a private news organisation in New Delhi. The Health Minister said, India is moving towards a futuristic healthcare approach with research focus shifting to prevention through futuristic strategies. Prevention, early detection and advanced research at molecular and genetic levels are the priority of this strategy. He said that diabetes, obesity, hypertension and cardiovascular diseases are increasingly affecting younger people, making preventive healthcare and early detection imperative. The Minister highlighted that changing dietary patterns, declining physical activity and the spread of lifestyle-related health risks across urban and rural India have made the challenge more widespread. Dr Singh said, India has witnessed a major

transformation in its healthcare and scientific capabilities and is emerging as an important global contributor in preventive healthcare and vaccine development. He underscored that India is also making significant progress in indigenous medical research, including the development of new antibiotics and advancements in genetic therapies. He also cautioned citizens against health-related misinformation, unverified nutrition advice and the unsupervised use of medicines for cosmetic purposes.

RISHU/SUPARNA/1608

TRIPTI : NT EP-I 22.11.2026
REV EVE AMIT SHAH-ARUNACHAL

Union Home Minister Amit Shah inaugurated the campus of the 12th Battalion of the National Disaster Response Force in Hollongi, near Itanagar in Arunachal Pradesh today. The new campus is aimed at strengthening disaster management infrastructure and improving the NDRF's preparedness and response capabilities in Arunachal Pradesh and other parts of the Northeast.

Describing the Northeast as highly vulnerable to natural disasters, Mr Shah said the battalion would serve not only Arunachal Pradesh but also the entire Northeast and neighbouring regions. He said strengthening disaster preparedness, promoting economic self-reliance and ensuring better livelihood opportunities would remain important priorities in the development of Arunachal Pradesh and the Northeast.

Mr Shah appreciated the decision of the NDRF Director General to open the Olympic-size swimming pool to swimming enthusiasts and athletes of Itanagar and Arunachal Pradesh free of cost.

Earlier in the day, Mr. Shah launched the Arunachal Pradesh Cooperative Vision Document 2027 and inaugurated the Saras Mela at the Dorjee Khandu State Convention Centre in Itanagar.

Addressing the Conference, the Cooperation Minister said, the Army and the Indo-Tibetan Border Police (ITBP) have been advised to procure agricultural produce directly from farmers in Arunachal Pradesh. He said the initiative would provide better market opportunities and financial benefits to local farmers while ensuring the availability of quality products for security forces. He said, such initiatives would also strengthen the bond of trust and cooperation between security forces and the local population.

Emphasising the need to strengthen self-reliance, the Minister said the State and the country must move forward by strengthening initiatives such as the Swavalamban Yojana. He urged the State Government to ensure that employment opportunities and the benefits of development reach every citizen.

<<>>CB/ KENPI RIBA/ITANAGAR/MAIL/1747

SHUKLA MP-II

23.11.2026

CRICKET-INDIA-NZ TEST

In Mens cricket, New Zealand were _____ for _____ in their second innings on Day five of the first Test against India in Wellington, when reports last came in.

Earlier, the Visitors declared their first innings at a record 720 for 9, taking a huge lead of 352 runs over New Zealand's first-innings score of 368. India's total of 720 is their highest-ever Test score outside India and the 18th-highest total in Test cricket history.

India also created two major records and became the first team to have their top five batters score 80 or more runs in the same innings. They also became the first team to build partnerships of 50 or more runs for each of the first seven wickets.

For Visitors, KL Rahul played a key role at the top of the order. He became the first Indian opener to score a Test century in all four SENA countries South Africa, England, New Zealand and Australia.

CB/MANOJ/NET/0445

SHUKLA MP-I

23.11.2026

INDIA - NEPAL TRAIN SERVICE

Prime Minister Narendra Modi and Prime Minister of Nepal Balendra Shah will jointly flag off the new weekly train service between Ayodhya in Uttar Pradesh and Janakpur Dham in Nepal through video conferencing from New Delhi today. The train service named Saryu- Kamla Express, introduced by Indian Railways, will establish an important rail link between two destinations deeply associated with the Ramayana tradition - Janakpur Dham, revered as the birthplace of Mata Sita, and Ayodhya, the birthplace of Lord Shri Ram. The initiative will provide passengers from both countries with improved access to these prominent religious and cultural centres

while reinforcing their shared civilizational heritage. Our correspondent reports that it is a major step of Indian Railways towards strengthening cross-border connectivity, religious tourism and India-Nepal Friendship.

CB/Anand Kumar/Ayodhya/Mail/0354

TRIPTI : NT EP-I 22.11.2026
GIRIRAJ SINGH TEXTILE MARKET

Union Textiles Minister Giriraj Singh today said that the Centre aims to expand India's textile market to 350 billion dollars by 2030-31. To achieve this target, the government is taking steps to accelerate the growth of the textile sector and promote various segments, including handlooms, handicrafts and the textile industry.

Giriraj Singh chaired a review meeting with senior officials of various departments in Pune to assess the progress of the textile sector. The meeting reviewed the functioning of the handloom and handicrafts sectors, the Cotton Corporation of India (CCI), the Central Silk Board (CSB), the jute industry and state and regional textile departments. Discussions were also held on the current status, challenges and future plans of the sector.

The Minister said that Maharashtra, particularly Pune, is an important centre for the development of the textile industry. Although western Maharashtra has substantial cotton production, the number of textile manufacturing units in the region is comparatively low. He noted that handloom and handicraft activities are significant in the region and stressed the need to effectively utilise the available potential and opportunities.

<<>>MADHAV JAYBHAYE/PUNE/MAIL/2033

TRIPTI : MEENU EP-I 22.11.2026
KURSEONG-GOYAL

Union Commerce and Industry Minister Piyush Goyal held a meeting with tea industry stakeholders at Makaibari in Kurseong. Organised by the Tea Board of India, the meeting focused on the current challenges facing the tea sector, along with its future prospects. Discussions covered key issues affecting tea gardens across the Darjeeling hills, Terai and Dooars regions. The consultation meeting was attended by Darjeeling MP Raju Bista, Kurseong MLA Sonam Lama, officials from the state administration, and representatives from various organizations associated with the tea

industry.

Key issues addressed included the impact of climate change, erratic weather patterns, declining tea production, rising production costs, increasing competition in the international market, and the need to sustain the identity and demand for Darjeeling tea globally. The discussion also explored ways to foster future development and unlock new opportunities for the tea sector.

<>BIRAJ NARAYAN ROY/KURSEONG/MAIL/2018

TRIPTI EP-I 22.11.2026

IMD-WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Tamil Nadu, Puducherry and Karaikal during the next five days. According to IMD, places over Andhra Pradesh and Andaman and Nicobar Islands will experience thunderstorms accompanied with lightning and gusty winds tomorrow. The Met Department has also forecast dense fog over Bihar, East Uttar Pradesh, Jharkhand, Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha tomorrow.

<><>RISHU/1943

TRIPTI EP-II 22-11-2026

HOCKEY- IND vs THAILAND

In Hockey, India thrashed Thailand 7-nil in their league-stage encounter of the Women's Asian Champions Trophy in Bhopal this evening. Deepika led the charge with a brilliant hat-trick, while Navneet Kaur scored a brace. Mumtaz Khan and skipper Sunelita Toppo also scored one goal each.

RUPESH/NET/1943